ong-5_ong-5.qxd 2/23/2026 11:12 PM Page 1



## రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 10శాతం నిధుల్ని కేటాయించాలి

**- వీరారెడ్డి డిమాండ్**

**ఒంగోలు, ప్రభాతవార్త**




ప్రకాశం భవనం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 10 శాతం నిధులు కేటాయించాలని కోరుతూ సోమవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం గత ఏడాది బకాయిలు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ హామీ మేరకు కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఉచిత పంటల భీమా పథకాన్ని పునరుద్ధరించాలన్నారు. ధరల స్థిరీకరణకు కనీసం రూ.3వేల కోట్లు కేటాయించాలన్నారు. ప్రకృతి విపత్తుల నిధికి రూ.4వేల కోట్లు కేటాయించాలన్నారు. వడ్డీ రాయితీకి రూ.2వేల కోట్లు కేటాయించాలన్నారు. మైనర్ ఇరిగేషన్‌కి కనీసం రూ.5వేల కోట్లు కేటాయించాలన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీలు, పంటల భీమా పరిహారం వెంటనే చెల్లించాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ హామీ మేరకు నూతన కౌలు చట్టాన్ని తీసుకోవాలన్నారు. కౌలు రైతులకు ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం రూ.2లక్షల వరకు షూరిటీ లేని పంట రుణాలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని వీరారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, ఉప్పుటూరు ప్రకాశరావు, ఎస్‌డీ సర్దార్ నాగేశ్వరరావు, అంజయ్య, సుబ్బారెడ్డి, వాసు, శ్రీను, సుబ్బారావు, ఇజ్రాయిల్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల రిలే నిరాహార దీక్ష

**ఉలవపాడు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**




అంగన్వాడీలకు కనీస వేతనం 26000 ఇవ్వాలని సోమవారం ఉలవపాడు లోని సిడిపిఓ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీఐటీయు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు విధించి కార్మికులను వీధుల పాలు చేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 42 రోజులు సమ్మె జరిగిందని, ఆ సమయంలో కూటమి నాయకులు సమ్మె శిబిరాల వద్దకు వచ్చి మేము అధికారంలోకి వస్తే జీతాలు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా అంగన్వాడీలకు జీతాలు పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు 26 వేల జీతం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొట్టే వెంకయ్య మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అదేవిధంగా హెల్పర్ల ప్రమోషన్ల విషయంలో రాజకీయ జోక్యం రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులతోపాటు కమిటీ సభ్యులు అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి: ఎంఈఓ రమణయ్య

**ఉలవపాడు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**



ఉలవపాడు ఎంఈఓ రమణయ్య సోమవారం పెద్ద పట్టపు పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులకు 100 రోజులు యాక్షన్ ప్లాన్ నిర్వహణ తో పాటు మధ్యాహ్న భోజన నాణ్యత గురించి పరిశీలించారు. మార్చి 16వ తేదీ నుండి జరుగు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల గురించి విద్యార్థులకు తగు సూచనలు చేశారు. అదేవిధంగా ఈ సమయంలో విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యా బోధన ఉండాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ కే సలీం భాష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

**ఉలవపాడు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**



ఉలవపాడు జి వి ఎస్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సోమవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు .ఉలవపాడు తో పాటు కరేడు కేజీబీవీ పాఠశాల విద్యార్థులు మరియు వీరేపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు పరీక్షల రాశారు. ఈ సెంటర్లో 218 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా 210 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎగ్జామ్ సూపరింటెంట్ గోపీచంద్ తెలిపారు.

## వేతనాలు పెంచాలంటూ అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



అంగన్వాడీల వేతనాల పెంచకుంటే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం. రమేష్ అన్నారు. అంగన్వాడీల వేతనాల పెంపు, ఇతర సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు ఒంగోలు ఐసిడియస్ సిడిపిఓ ఆఫీస్ వద్ద రిలే నిరహారదీక్షలు ప్రారంభించారు. ఈ రిలే నిరహారదీక్షలలో రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీలు వేతనాల పెంపు, ప్రీస్కూల్ బలోపేతం చేయాలని 42 రోజులు పాటు చారిత్రాత్మక సమ్మె చేసారన్నారు. సమ్మె శిబిరాలను సందర్శించిన అప్పటి ప్రతిపక్షనేత నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీని వమ్ముచేశారన్నారు. ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు కావస్తున్నా 2 బడ్జెట్లు పెట్టినా నేటికి అంగన్వాడీల వేతనాల ఊసే ఎత్తకపోవడం మహిళలను నిలువునా మోసగించడమేనన్నారు.సిఐటియు జిల్లా కార్యదర్శి జి. రమేష్ మాట్లాడుతూ అంగనవాడీల అగ్రహానికి గురికాకముందే ప్రభుత్వం మెల్కొని సమస్యలు పరిష్కరించాలన్నారు.అంగన్వాడీలను పర్మినెంట్ చేసేంత వరకు వేతనాలతో సంబందంలేకుండా ప్రభుత్వ సంక్షేమపథకాలను అందరికి అమలుచేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే తగిన నిర్ణయం తీసుకోని వేతనాలు పెంచకుంటే మార్చి 2 విజయవాడ మహాధర్నాకు తరలిరావాలని అన్నారు. ఈ రిలే నిరహారదీక్షలలో అంఖన్వాడీ ఒంగోలు ప్రాజెక్టు కార్యదర్శి కె. హెమీమా,నాయకులు స్వాతి, శ్రీదేవి, ఉషా,ముక్తార్, సుభాషిణి, జ్యోతి, మార్తమ్మ,శ్రీలత, మాధవి, శ్రీలక్ష్మి లు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి 75 ఫిర్యాదులు

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ మరియు పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీకోసం (పీజీఆర్ఎస్) నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పోలీస్ అధికారులకు ప్రత్యక్షంగా వివరించారు. ప్రతి ఫిర్యాదుదారుతో అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. అందిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, తక్షణ పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని బాధితులకు అధికారులు భరోసా ఇచ్చారు. పోలీస్ అధికారులు అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ప్రజలకు భరోసానిచ్చే వ్యవస్థగా, న్యాయం అందించే నిబద్ధతతో పోలీసులు వ్యవహరిస్తున్నారని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానంగా భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఉద్యోగ మోసాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు, మరియు ఇతర సామాజిక సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. ప్రజల నుంచి అందుతున్న ప్రతి ఫిర్యాదును సీరియస్‌గా తీసుకుని, చట్టపరంగా సరైన దిశలో చర్యలు చేపట్టడం పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, గుడ్లూరు ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, సంతమాగులూరు సిఐ కె.వెంకటరావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్ రావు, ప్యానల్ అడ్వకేట్ బి. బాలాజీ సింగ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## టెన్త్ 71 మంది విద్యార్థులకు పరీక్ష రైటింగ్ ప్యాడ్స్ పంపిణి

**జె. పంగులూరు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీ ఓం దివ్య ఇండియన్ గ్యాస్ పంగులూరు ప్రొప్రైటర్ ఫణిదపు చెంచు రామారావు గ్యాస్ వాడకం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. ఫనిదపు చెంచు రామారావు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. మార్చి 2026 లో పరీక్ష రాసే పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు 71 మందికి ఉచితంగా రైటింగ్ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**దోర్నాల, ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**





ఈ నెల 25వ తేదీన మార్కాపురం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్న నేపథ్యంలో మార్కాపురం పట్టణంలోని మార్కాపురం - తర్లుపాడు రోడ్డులో సాయి బాలాజీ పాఠశాల ఎదుట ఈ నెల 25వ తేదీన జరగబోయే ముఖ్యమంత్రి బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు , జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు,జాయింట్ కలెక్టర్ నివాసరావు, ఎస్ఎస్‌జీ అదనపు ఎస్పీ ఎస్.వి.రమణ మరియు ఇతర అధికారులు కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏ ఎస్ ఎల్) నిర్వహించి సమీక్షించారు .ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగే హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి, అక్కడ జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. అదేవిధంగా సీఎం కాన్వాయ్ రూట్‌ను పరిశీలించి, బందోబస్తు మరియు భద్రతా చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రతి శాఖకు కేటాయించిన విధులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. హెలిప్యాడ్ ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టడంతో పాటు, సభా ప్రాంగణంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ఇతరుల వాహనాలకు వేర్వేరు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు ఆదేశించారు.అనంతరం ఈనెల 25వ తేదీన దోర్నాల మండలంలోని సొరంగాల నుంచి సాగర్ జలాశయానికి నీటిని తరలించే ఫీడర్ కెనాల్ శంకుస్థాపన కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో గంటావానిపల్లిలోని ముందస్తు భద్రతా ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. హెలిప్యాడ్ ప్రదేశం,వీఐపీల వాహనాల రాక, పార్కింగ్ ఏరియా మరియు చుట్టు ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ఇంకా తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించి, తగిన చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ సూచించారు.అనంతరం దోర్నాల మండలంలోని సొరంగాల నుంచి సాగర్ జలాశయానికి నీటిని తరలించే ఫీడర్ కెనాల్ శంకుస్థాపన కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో గంటావానిపల్లిలోని ముందస్తు భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు,ఎస్ ఎస్ జి అడిషనల్ ఎస్పీ ఎస్.వి. రమణ , ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్ బాబు మరియు జిల్లా అధికారులు పరిశీలించారు. హెలిప్యాడ్ ప్రదేశం, చుట్టూ బారిగేట్లు ఏర్పాట్లు, వీఐపీల వాహనాల రాక, పార్కింగ్ ఏరియా మరియు చుట్టు ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ఇంకా తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించి, తగిన చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, డీఆర్డీఏ పీడీ నారాయణ, డ్వామా పీడీ జోసెఫ్ కుమార్, డీఎస్పీ నాగరాజు, మార్కాపురం సీఐ సుబ్బారావు, వై. పాలెం సిఐ అజయ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- దివ్యాంగులకు 35 ఉచిత స్కూటీలు, 91 మందికి సీఎంఆర్ చెక్కులు పంపిణీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**జె. పంగులూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వంలో సి ఎస్ ఆర్ ఎఫ్, ఏపీ సోలార్ కార్పొరేషన్, దాతలు సంస్థల అధినేతల సహాయ సహకారాలతో దివ్యాంగులకు ట్రై స్కూటీలను అందించి వారి మునుగడకు మార్గదర్శకాన్ని చూపిస్తుంది అన్నారు. మండలంలోని ముప్పవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విద్యుత్తు శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు 35 ట్రై స్కూటీలను, 91 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. తొలుత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ సోలార్ కార్పొరేషన్, సి ఎస్ ఆర్ ఎఫ్ గ్రాండ్స్ ద్వారా 70 లక్షల 33 వేల 123 రూపాయల నగదును అందించామని, ఇప్పటివరకు నియోజకవర్గంలో 2,500 మందికి సహాయం అందించామన్నారు. దాతలు, వ్యాపారవేత్తలు, అసిస్ట్ సంస్థలు ఆర్థిక సహాయ సహకారాలతో 132 మందికి, 165 మంది దివ్యాంగులకు



ట్రై స్కూటీ లను పంపిణీ చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో దివ్యాంగులకు 167 ట్రై స్కూటీలు పంపిణీ చేశామన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు అధికారంలోకి రాగానే దివ్యాంగులు పింఛన్ ను రూ.6 వేలకు పెంచామని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మంది పేదలకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. ఇంకా 140 అప్లికేషన్ లు వచ్చినాయని, దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఆర్థిక సహకారాలతో మార్చి నెలాఖరులో పంపిణీ చేస్తామన్నారు. ట్రై స్కూటీలు డ్రైవింగ్ ఉండాలని, నలుగురు తో పాటు బయట పనులు చేసుకునే విధంగా మీ జీవనోపాధికి, జీవితాలకు ఈ స్కూటీలు ఉపయోగపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావు రమేష్ బాబు, చింతల సహదేవుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కుక్క పల్లి పద్మా ఏడుకొండలు, తెలుగుదేశం పార్టీ నాయకులు బురెడ్డి ఓబుల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు కర్రీ వెంకట సుబ్బారావు, గుర్రం శేఖర్ బాలిన రామ సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ మహిళా మండలి అధ్యక్షురాలు గుంటుపల్లి రాణి, కొండమంజులూరు, కోటపాడు, జెవి పాలెం గ్రామాల సొసైటీ అధ్యక్షులు బత్తుల వెంకటరావు, ల సింగర్ కొండ, అల్లంనేని బ్రహ్మానంద స్వామి, ఎస్సై బి వినోద్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు 8వ రోజు నిరవధిక సమ్మెతో మూతపడిన సహకార సంఘాలు

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వాన్ని, అప్కాబ్ వార్ని, కమిషనర్ పిఎసిఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని గత 18 నెలలుగా ఎన్నోసార్లు కోరినప్పటికి మాట ఇచ్చి సమస్యలు తీర్చనందున రాష్ట్ర జె. ఏ. సి. నిర్ణయం మేరకు గత 2 నెలలుగా డి. సి. ఓ. కార్యాలయంల వద్ద, డి. సి. సి. బి. వద్ద, ధర్నాలు చేస్తూ నల్లభ్యాడ్జిల తో విధులు నిర్వహించారు ఫిబ్రవరి 16 సోమవారం నుండి సహకార సంఘ కార్యకలాపములు నిలిచిపోయాయి.ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం, ఒంగోలు వద్ద ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ. ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 36 జి.ఓ అమలు పర్చాలి 2019 మరియు 2024 పి. ర్. సి. ఇవ్వాలి లేని పక్షం లో 50 తగ్గకుండా మధ్యంతర భృతి ఇవ్వాలి 2 లక్షలు గ్రాడ్యూటీ సీలింగ్ ఎత్తివేసి ఎక్ట్ ప్రకారం గ్రాడ్యూటీ చెల్లించాలి,2019 తరువాత జాయిన్ అయిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి.పదవీ విరమణ వయస్సు 60 నుండి 62కు పెంచాలి. పిడిసిసి బ్యాంక్ వద్దనుండి కలెక్టర్ ఆఫీస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలియజేశారు. కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షులు మనోజ్ కుమార్, కార్యదర్శి రామాంజనేయ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి శంకర్ అంజిరెడ్డి తదితరులు నాయకత్వం వహించారు.



# పల్లెగొంతుకు బెల్టు..

*- ప్రతి గ్రామంలో మూడు నాలుగు బెల్టు షాపులు ఏర్పాటు*

*- ఒక్కో బాటిల్‌పై రూ50లు అదనంగా వసూళ్లు*

*- జాతీయ రహదారి పైన మొబైల్ బెల్టు షాపులు*

*- మా మద్యం మా ఇష్టం - నిబంధనలకు తిలోదకాలు*

**ఒంగోలు, ప్రభాతవార్త**



మద్యం విక్రయాలే పరమావధిగా టీడీపీ ప్రభుత్వం వ్యవహారిస్తుంది. మందు బాబులను ఎంత మత్తులోకి దింపితే అంత ఆదాయం వస్తుందన్న లక్ష్యంతో ముందుకెళ్తుంది. శాంతి భద్రతలు మృగ్యమైన మహిళలకు రక్షణ కొరవడిన వారిని అరికట్టే దిశగా అడుగులు లేకుండా అందుకు భిన్నంగా వ్యవహారిస్తోంది. జాతీయ రహదారిపై విచ్చలవిడిగా బార్లు, మొబైల్ షాపులు వెలుస్తున్నాయి. ఇటీవల పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ఘటనలో పలువురు గాయపడగా మారికొందరు మృత్యువాత పడ్డారు. అయినా వీరిని పట్టించుకోకుండా బార్లను ఏర్పాటు చేయడంపై స్థానికులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహారించాలని కోరుతున్నారు. టీడీపీ ప్రభుత్వంలో మద్యం ఏరులై పారుతుంది. తాజాగా నిబంధనలకు పాతర వేస్తూ ఒంగోలు నగరంలో చుట్టు పక్కల బార్లు వెలిశాయి. అసలే జాతీయ రహదారి ఆపై తరచు ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో పెట్టడం విడ్డూరంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో వీధివీధిన వెలిసిన బెల్టు షాపులతో మహిళలకు రక్షణ కరువవుతుంటే ఇలా వ్యవహారిస్తుండడంపై ప్రజానీకం భగ్గుమంటుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 171 మద్యం దుకాణాలు ఉన్నాయి. 25 బార్లు, 18 గీత కార్మికులకు ఇచ్చిన మద్యం షాపులు ఉన్నాయి. గత నెలలో సుమారు 107కోట్లు మద్యం విక్రయాలు జరిగాయి. ఈ నెలలో సుమారు 116 కోట్ల లక్ష్యంగా ఎక్సైజ్ ఉన్నతాధికారులు నిర్ధేశించారు. రోజుకు నాలుగు కోట్లు చొప్పున విక్రయాలు చేపట్టాలి. దీంతో క్రింది స్థాయి అధికారులు మద్యం దుకాణ యజమానులపై ఒత్తిడి తెచ్చి లక్ష్యాలను పూర్తి చేస్తున్నారు. దీనిని అవకాశంగా తీసుకుని మద్యం షాపుల యజమానులు గ్రామాల్లో బెల్టు దుకాణ దారులతో అమ్మకాలు సాగిస్తున్నారు. ఇదే అదునుగా ఎక్సైజ్ అధికారులు సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అన్ని ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో జిల్లా ఉన్నతాధికారులు పర్యటిస్తూ టార్గెట్లు పూర్తి చేయాలని, టార్గెట్లు పూర్తి చేయకపోతే మీకు మోమోలు ఇస్తామని అక్కడి అధికారులను బెదిరిస్తున్నట్లు సమాచారం. అంతే కాకుండా ఒక్కో స్టేషన్ పరిధిలోకి ఉన్నతాధికారులు వెళ్ళి షాపులు పరిశీలించేటప్పుడు ఆ అధికారికి కారు డీజిల్ ఖర్చులు కింద డ్రైవర్‌కు రూ.5వేలు ఇవ్వమని ఆదేశిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో కొంత మంది ఎక్సైజ్ సీఐ, ఎస్సైలు షాపుల తనిఖీలకు వచ్చి డీజిల్ పోయించాలని ఉన్నతాధికారులు రూ.5వేలు మమ్మల్ని ఇవ్వమని అడగటం ఏమిటని వారు లోలోపల మదనపడుతున్నట్లు సమాచారం. నెల వారి పదో తేదీ కల్లా వైన్ షాపుల దగ్గర నుంచి మామూళ్లు తప్పనిసరిగా పంపించాలని ఒక పక్క ఆదేశాలు ఇస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మరో పక్క తనిఖీలకు వచ్చి డీజిల్ ఖర్చులు మాపై రుద్దడం ఏమిటని లబోదిబోమంటున్నట్లు సమాచారం. ఇటీవల జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు హైవేపై యాక్సిడెంట్లు ఎక్కువగా జరగడంతో ఆయన ఆదేశాల మేరకు మద్యం, బెల్టు షాపులపై టాస్క్‌ఫోర్సు అధికారులు దాడులు నిర్వహించారు. ఒక్క రోజు ఐదు ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయి. నాగులుప్పలపాడు మద్దిరాలపాడు జాతీయ రహదారి మద్యం బెల్టు షాపు నిర్వహిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి ఆరు బీర్లతో పాటు, అయిదు క్వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. చీరాల జాతీయ రహదారిపై బెల్టు షాపు, గుళ్ళాపల్లి జాతీయ రహదారిపై మద్యం విక్రయిస్తున్న మరొకరికి అదుపులోకి తీసుకుని 45 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. కొత్తపట్నం మండలం అల్లూరులో బెల్టు షాపు నిర్వహిస్తున్న ఒకరిని అదుపులోకి తీసుకుని 31 మద్యం క్వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మద్యం ఊరూరా ఏరులై పారుతుంది. ప్రతి పల్లెలో నాలుగైదు బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. క్వాటర్ బాటిల్‌కు రూ.50లు అదనంగా వసూళ్లు చేస్తున్నారు. మరో పక్క జాతీయ రహదారి వెంట మోటార్ సైకిళ్లపై మొబైల్ బెల్టు షాపులు కూడా నడుస్తున్నాయి. మామూళ్ల మత్తులో జోగుతున్న ఎక్సైజ్ అధికారులు అక్రమాల వైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం టాస్క్‌ఫోర్సు అధికారులు మాత్రమే అరకొర దాడులతో సరిపెట్టి మిన్నకుండిపోతున్నారు. జిల్లాలో అనేక ప్రాంతాల్లో ఎక్సైజ్ అధికారులకు వైన్ షాపుల్లో వాటాలు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇది ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంతానికి చెందిన ఒక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఆ సర్కిల్‌లో పని చేస్తున్న అధికారికి, వైన్ షాపుల్లో, బార్లలో వాటా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ ప్రాంతంలో అన్ని వైన్ షాపులను ఐక్యం చేసి సిండికేట్‌గా ఏర్పడి వారిష్టానుసారంగా అధిక రేట్లకు అమ్ముతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని అక్కడి స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బెల్టు షాపులను నివారించి ప్రమాదాల భారిన పడకుండా కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

## - 13 మంది గైర్హాజర్




**బల్లికురవ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలుప్రశాంత వాతావరణంలో కొనసాగాయి.విద్యార్థులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పరీక్షల చీఫ్ సుధాకరరావు తెలియజేశారు. అదే విధంగా వైద్య ఆరోగ్య సిబ్బంది కూడా పరీక్ష ప్రారంభం నుండి, ముగింపు వరకు అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఎస్సై వై.నాగరాజు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. కళాశాలలో ఏర్పాటు చేసిన అన్ని రూములను తిరిగి చూసి, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఏర్పాటు చేసిన వీడియో కెమెరా ద్వారా పరీక్షలు కొనసాగుతున్న అన్ని రూములలో విద్యార్థులు పరీక్షల రాస్తున్న విధానాన్ని పరిశీలించారు. కళాశాలలో కొనసాగుతున్న ఏర్పాట్ల గురించి ప్రిన్సిపాల్ సుధాకరరావు, ఎస్సై నాగరాజుకు వివరించారు. తొలి రోజున పూర్తి స్థాయిలో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. తొలి రోజు పరీక్షలకు వందమంది హాజరు కావాల్సి ఉండగా 87 మంది మాత్రమే హాజరయ్యారు. 13 మంది పరీక్షలకు గైర్హాజరైనట్లు చీఫ్ సుధాకరరావు తెలియజేశారు.

# దివ్యాంగులపై మమకారం చూపుతున్న మండల పార్టీ నేతలు

## - వారి ఆర్థిక అవసరాలు గుర్తించి చేయూత



**బల్లికురవ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

మండలంలోని వికలాంగులకు మంత్రి గొట్టిపాటి అభయహస్తంతో, అవసరం ఏమున్నా, వస్తున్నాం మీ ముందుకు అంటూ నూతనంగా మండల పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన దూళిపాళ్ల హనుమంతరావు అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. అర్హులైన వికలాంగులను గుర్తించి వారికి ట్రై సైకిళ్లు, మూడు చక్రాల స్కూటీలు మంత్రి గొట్టిపాటి సహకారంతో అందజేస్తూ దివ్యాంగులకు బాసటగా నిలుస్తున్నాడు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో వికలాంగులకు ఎక్కడ పరికరాలు అందజేసిన అందులో బల్లికురవ మండలానికి చెందిన వారు ఉంటారు. వీరికి తోడు మండలంలోని కొప్పెరపాడు గ్రామానికి చెందిన వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దమ్ము అంజయ్య కూడా మారుమూల గ్రామాలను సైతం శోధన పట్టి వికలాంగుల హక్కుల కోసం పోరాడుతూ వారికి మంత్రి గొట్టిపాటి సహకారంతో అవసరమైన ఉపకరణాలు అందజేస్తుంటారు. ఒక వైపు మండల పార్టీ కార్యవర్గం, మరొక వైపు వికలాంగుల సంక్షేమ సంఘం, వీరి విజ్ఞప్తులను స్వీకరిస్తూ సానుకూలంగా స్పందించి సకాలంలో దివ్యాంగులకు అవసరమైన ప్రతి అవసరాన్ని తీరుస్తూ గొట్టిపాటి తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. సోమవారం ముప్పవరం పార్టీ కార్యాలయంలో జరిగిన దివ్యాంగుల వాహనాల పంపిణీలో నక్క బొక్కల గ్రామానికి చెందిన దూళిపాళ్ల హనుమంతరావుకు స్కూటీని అందజేశారు. నక్కబొక్కలపాడు నీటి సంఘం అధ్యక్షులు దర్శి రామస్వామి వికలాంగులకు తమ వంతు సహకారం అందజేస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. అంతే కాకుండా ప్రభుత్వం నుండి వారికి రావాల్సిన లబ్ది చేకూరే పథకాలను రాబట్టడం, సంక్షేమ పథకాలను వారికి అందజేయడంలో అన్నీ తామై అండదండలు అందిస్తుంటారు. సీఐఎఫ్ రుణాల ద్వారా చిల్లర దుకాణాలు, ఎలక్ట్రానిక్ షాపులు, టీవీ రిపేరు షాపులు, సోడా బండ్లు, కుట్టు మిషన్లు ఇలా వివిధ రకాల ఉపాధి, వ్యాపారాలు నిర్వహించుకోవడానికి, దివ్యాంగులకు అవకాశం కల్పించడంలో వారికి తమ వంతు సహకారం అందజేస్తుంటారు.

# ఫలించిన ఎమ్మెల్యే ఏలూరి కృషి

- పర్చూరు - ఇంకొల్లు ఆర్అండ్బి రోడ్డు పనులు ప్రారంభం
- తొలగనున్న వాహనదారులు, ప్రజల ఇబ్బందులు
- కాంట్రాక్టర్, శాఖల మధ్య సమన్వయం చేసిన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే ఏలూరి సమీక్షతో తొలగిన అడ్డంకులు
- త్వరితగతిన పనులు పూర్తి చేసేలా కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే ఏలూరి కీలక ఆదేశాలు



**మార్టూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

పర్చూరు - ఇంకొల్లు ఆర్అండ్బి రహదారి అభివృద్ధి పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిరంతర కృషి, అధికారులతో వరుస సమీక్షల ఫలితంగా నిలిచిపోయిన పనులు కదలికలోకి వచ్చాయి.దీంతో అనేక ఏళ్ళుగా ఎదుర్కొంటున్న వాహనదారులు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగనున్నాయి.ఈ రహదారి అనేక గ్రామాలకు ప్రధాన రవాణా మార్గంగా ఉండటంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు కీలకంగా ఉంది. గత కొంత కాలంగా రహదారి దెబ్బతినడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు కూడా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు పలుమార్లు విజ్ఞప్తులు చేశారు.ఈ సమస్యను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆర్అండ్బి అధికారులు,కాంట్రాక్టర్, సంబంధిత శాఖల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శాఖల మధ్య సమన్వయం లోపించడం, సాంకేతిక సమస్యల వల్లే పనులు ఆలస్యమవుతున్నాయని గుర్తించిన ఆయన, అడ్డంకులను తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకున్నారు.

### అడ్డంకుల తొలగింపు :

ఎమ్మెల్యే సమీక్ష అనంతరం సాంకేతిక, పరిపాలన సమస్యలు పరిష్కారమయ్యాయి. అవసరమైన అనుమతులు, వనరుల సమీకరణపై స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు కీలక ఆదేశాలు జారీ చేశారు.

### ప్రజల సౌకర్యం ప్రథమ ప్రాధాన్యం :

ప్రజల సౌకర్యమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. పనుల్లో ఎలాంటి అలసత్వం సహించం. నిర్ణీత గడువులో రహదారిని పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు. పనుల పురోగతిని వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని తెలిపారు.

### ప్రజల్లో హర్షం :

రోడ్డు పనులు ప్రారంభం కావడంతో పర్చూరు, ఇంకొల్లు పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న సమస్య పరిష్కార దిశగా అడుగులు పడటంతో స్థానికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. పనులు పూర్తయితే రవాణా సౌకర్యం మెరుగుపడి, ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

# యర్రగొండపాలెంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

## - నిముషం నిబంధన అమలు




**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

యర్రగొండపాలెంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. నిముషం నిబంధన అమలు తథ్యమంటూ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నేటి నుంచి అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ప్రారంభమయ్యాయి. మార్చి 4 వరకు జరగనున్న ఈ పరీక్షల కోసం పూర్తి ఏర్పాట్లు చేశారు. పరీక్షకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్న 12గంటల వరకుపరీక్షలు జరగనున్నాయి. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సమయపాలన పాటించాలని అధికారులు సూచించారు. ఒక్క నిముషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. విద్యార్థులు అరగంట ముందే చేరుకోవాలని పేర్కొన్నారు. ఈ ఏడాది యర్రగొండపాలెం నియోజకవర్గ వ్యాప్తంగా 1857 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. అందులో ఫస్ట్ ఇయర్ విద్యార్థులు సెకండియర్ విద్యార్థులు ఉన్నారు. యర్రగొండపాలెం మండల కేంద్రంలో 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మాచర్ల రోడ్డులోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల, మార్కాపురం రోడ్డు నందు గల ప్రభుత్వ జూనియర్ కళాశాల అదే విధంగా మాచర్ల రోడ్డు ముస్లిం షాదిఖానా దగ్గరి ప్రైవేటు జూనియర్ కళాశాల అయిన వాగ్దేవి జూనియర్ కళాశాల, వినుకొండ రోడ్డులోని గౌతమి జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేశారు. వినుకొండ రోడ్డులోని గౌతమి జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్సులు నిర్వహించే కళాశాలలకు సంబంధించిన విద్యార్థులందరికి గౌతమి కేంద్రంగా పరీక్షలు జరుగుతున్నట్లు చెబుతున్నారు. పరీక్షల్లో అక్రమాలు జరగకుండా నిఘా ఉంచేందుకు ప్లయింగ్ స్క్వాడ్‌లను రంగంలోకి దించారు. అన్ని కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు ఆర్ఐఓ కొండపల్లి ఆంజనేయులు స్పష్టం చేశారు.

# నేడు లింగసముద్రంలో విద్యుత్‌కు అంతరాయం

**లింగసముద్రం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

లింగసముద్రం మండల కేంద్రం లింగసముద్రం, వెంగళాపురం, ఏజిపాడు ఈ మూడు ఫీడర్లకి ఆర్డిఏసెస్ వర్క్ వలన నేడు మంగళవారం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు కరెంట్ నిలిపివేయబడును. కావున వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాల్సిందిగా ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్ ఏఈ షేక్ ఫిరోజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గ్రామస్తులకు ఆత్మీయ విందు ఇచ్చిన నేతాజీ సుబ్బారెడ్డి



**సీఎస్‌పురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

నెల్లూరు నేతాజీ విద్యాసంస్థల అధినేత, నెల్లూరు వైసీపీ నాయకులు ముదిరెడ్డి వెంకట(నేతాజీ) సుబ్బారెడ్డి, నెల్లూరు 45వ వార్డు మున్సిపల్ కౌన్సిల్ వేదవతి దంపతులు తమ స్వగ్రామమైన బొంతవారిపల్లి గ్రామంలోని ప్రజలకు ఆత్మీయ విందు ఇచ్చారు. సుబ్బారెడ్డి తల్లిదండ్రులు ముదిరెడ్డి వెంకటరెడ్డి, లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు, కుమార్తెలు నేతాజీ సుబ్బారెడ్డి, వేదవతి దంపతుల ఆధ్వర్యంలో ఈ ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో భాగంగా 300 మందికి భోజనాలు, గ్రామంలోని మహిళలకు చీర జాకెట్, పురుషులకు చొక్కా ప్యాంట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఒత్తిడికిలోను కాకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలను సాధించాలి

## - ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

ఇంటర్‌పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికి యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో యర్రగొండపాలెం నియోజకవర్గ విద్యార్థినీ, విద్యార్థులు అందరూ ఆత్మవిశ్వాసంతో ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలను సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఇప్పటి వరకు చేసిన కృషి వారికి మంచి ఫలితాలను అందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యార్థులు భయాందోళనలు లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, సమయపాలనను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అదే విధంగా దూర ప్రాంతాల నుంచి పరీక్ష సెంటర్లకు వచ్చే విదాయర్థులకు సకాలంలో చేరుకునే విధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సహకరించాలని కోరారు. రివిజన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా చదివిన అంశాలపై స్పష్టత పెరుగుతుందని తెలిపారు. పరీక్ష సమయంలో ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదివి, అర్థం చేసుకుని సమాధానాలు రాయడం ద్వారా మంచి మార్కులు సాధించవచ్చని సూచించారు. పరీక్షలకు ముందు మానసిక ప్రశాంతత ఎంతో ముఖ్యమని, ఒత్తిడికి లోనుకాకుండా ధైర్యంగా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు, గురువులు పెట్టుకున్న ఆశలను నెరవేర్చే విధంగా అద్భుత ఫలితాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండాలని కోరుతూ, వారు ఉన్నత శిఖరాలను అధిరోహించి కుటుంబ సభ్యులకు, గురువులకు, గ్రామాలకు గర్వకారణం కావాలని ఆకాంక్షించారు. ఇంటర్ పరీక్షలకు హాజరవుతున్న ప్రతి విద్యార్థికి విజయం చేకూరాలని కోరుతూ తన శుభాకాంక్షలను తెలియజేశారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందిన తరువాత ప్రత్యక్షంగా కలిసి అభినందనలు తెలుపుతానని పేర్కొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ గురించి విద్యార్థులకు అవగాహన



**మార్టూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో శ్రీ తోటకూరి వెంకట నారాయణ రిటైర్డ్ లెక్చరర్‌చే నేతాజీ సుభాష్ చంద్రబోస్ గురించి అవగాహన కార్యక్రమం శ్రీ వివేకానంద విద్యాసంస్థలలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న బాల బాలికలకు వివరించడం జరిగింది. శ్రీ వివేకానంద విద్యాసంస్థలు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి నేతలు గురించి మనం తెలుసుకోవడం చాలా మంచి కార్యక్రమంగా భావిస్తూ భావితరాలకు వారి స్ఫూర్తిని గుర్తు చేసుకోవడం చాలా మంచిది. తదనంతరం తోటకూర వెంకటనారాయణ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ గురించి విద్యార్థినీ,విద్యార్థులకు ఆయనచేసిన పనులు అప్పట్లో భారతదేశానికి స్వాతంత్ర్యం రావడం కోసం ఆయన పడిన కష్టాలు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్టూరు రోటరీఅధ్యక్షులు మాదాల సాంబశివరావు,చిలకలూరిపేటక్లబ్ మాజీ అధ్యక్షులు తోటకూర వెంకట నారాయణ, రోటరీ మాజీ అధ్యక్షులు జాష్టి సాంబశివరావు, రొటేరియన్ మోటుపల్లి అంకయ్య,చల్లగుంట శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్, క్లాస్ టీచర్స్ పాల్గొని విజయవంతం చేశారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకి సహకరించండి

## - ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు



**లింగసముద్రం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు మండల ప్రజలు సహకరించాలని ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు కోరారు. యూనిఫైడ్ సర్వే ద్వారా సమగ్ర వివరాలను సేకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తుందని, సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకునేలా చూస్తుందని ఆయన తెలిపారు. సర్వే సిబ్బంది ప్రజల వద్దకు సర్వే చేసేందుకు వచ్చినప్పుడు పూర్తి స్థాయిలో సమాచారం ఇచ్చి సహకరించాలని ఆయన కోరారు.

# బైకును ఢీకొట్టిన ఆర్టీసి బస్సు... యువకుడు మృతి





**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

బైక్‌ను ఆర్టీసి బస్సు ఢీకొట్టడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన సోమవారం ఉదయం మార్కాపురం పట్టణంలోని ఏపీఎస్ ఆర్టీసీ డిపో సమీపంలో చోటు చేసుకుంది. పుల్లలచెరువు గ్రామానికి చెందిన అమిన్ రెహామాన్ (26) అనే యువకుడు మార్కాపురం పట్టణంలోని తన అత్తగారి ఇంటికి వచ్చి భార్యను చూసి తిరిగి వెళ్తుండగా తిరుపతి నుండి శ్రీశైలం వెళ్తున్న ఎపి 40 జెడ్ 0725 నెంబరు గల ఆర్టీసి బస్సుస్థానిక ఆర్టీసి డిపో వద్ద బైక్‌ను ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. యువకుడికి ఇటీవల కాలంలో వివాహం జరిగినట్లు తెలిసింది. యువకుడు పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలో ఉన్నట్లు సమాచారం. అమిన్ రెహామాన్ మృతితో అతని భార్య, బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

### మిట్టమీదిపల్లి మోడల్ స్కూల్లో 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం



**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

మార్కాపురం మండలం పరిధిలోని మిట్టమీదిపల్లి గ్రామంలో గల ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్లో 2026-2027 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఈ నెల 23వ తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని స్కూల్ ప్రిన్సిపల్ బి. వేణుగోపాల్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. 6వ తరగతిలో మొత్తం 100 సీట్లు అందుబాటులో ఉన్నాయని 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత కలిగిన ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలోని విద్యార్థులు అందరూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు ఫీజు కింద ఓసి, బీసీ విద్యార్థులు 200/- ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 125/- రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తులను సంబంధిత వెబ్సైట్ల ద్వారా ఆన్లైన్లో చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 12వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుందన్నారు. అర్హులైన విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ బి వేణుగోపాల్ కోరారు.ఇతర వివరములకు 7416438378, 9052460890,8985056837 మొబైల్ నెంబర్స్‌ను సంప్రదించాలన్నారు.

# మోహనదాస్ మృతికి సంతాపం



**సింగరాయకొండ,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త**

సింగరాయకొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బార్ అసోసియేషన్ హాల్‌లో ఒంగోలు మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగిశెట్టి మోహనదాస్ మృతికి సంతాపం తెలిపారు.ఈ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సన్నెబోయిన శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో న్యాయవాదులు మోహనదాస్ మృతికి రెండు నిమిషాల మౌనం పాటించారు.ఈ సందర్భంగా సన్నీబోయిన శ్రీనివాసులు మాట్లాడుతూ మోహనదాస్ సేవలు న్యాయవాద సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు.సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయ అనుబంధ రంగాలకు 50 బడ్జెట్ కేటాయించాలి



**మార్కాపురం, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త**

ఏపీ.. రైతు సంఘం డిమాండ్మార్కాపురం జిల్లా కేంద్రంలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకులు దేవేండ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు దాని అనుబంధ రంగాలకు బడ్జెట్‌లో కనీసం 50 శాతం నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అన్నదాత సుఖీభవ పథకానికి ఈసారి బడ్జెట్‌లో నిధులు తగ్గించారని, గత ఏడాది బకాయిలను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఉచిత పంటల భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, ధరల స్థిరీకరణ నిధి కింద కనీసం రూ.3,000 కోట్లు కేటాయించాలని, విపత్తుల నిధి కింద రూ.4,000 కోట్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సీపీఐ మార్కాపురం నియోజకవర్గ సీనియర్ నాయకులు మాట్లాడుతూ మైనర్ ఇరిగేషన్ పథకాల కింద రూ.5,000 కోట్లు కేటాయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం కార్యదర్శి పి.కొండయ్య,నాయకులు కే. కోటేశ్వరావు,ఎస్.కే. కాశీం,కాశయ్య,వీరయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతతో ముందడుగు



**తాళ్లూరు, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉంటే జీవితంసుఖవంతంగా సాగుతుందని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ శివ నాయక్ అన్నారు. తాళ్లూరు ఏబీసీ హైస్కూల్, అయ్యలపాలెంల్లో సోమవారం ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, నాబార్డు వారి ఆర్థిక అక్షరాస్యత నిధులు సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులు నిర్వహించారు. కళాజాత బృందం సభ్యుడు ఎన్. జయరావు ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకుఅందిస్తున్న ఆర్థిక సేవలు,రైతులకు, వివిధ వర్గాల అభ్యున్నతికి అందిస్తున్న రుణాలు, భీమా సౌకర్యాల గురించి ఉదాహరణతో వివరించారు. ఆన్ లైన్ మోసాల గురించి అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అధిక వడ్డీలకు ఆశ పడి కష్టపడి సంపాదించిన సొమ్మును పరుల పాలు చెయ్యవద్దని, బ్యాంకు ఇస్తున్న వడ్డీను పొంది సొమ్ము గ్యారంటీగా పెంపుదల పొందే విధానాన్ని వివరించారు. పలు ఆర్థిక పరమైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన వారికి బహుమతులు అందించారు.ఆయా కార్యక్రమా ల్లో ఏబీసీ హైస్కూల్ కరస్పాండెంట్ తూము శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వర రెడ్డి, బీసీలు క్రిష్ణారెడ్డి, సుధాకర్, బ్యాంకు సిబ్బంది నరసింహారావు, కళాజాత బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శివారాధన మోక్షానికి సోపానం




**ఒంగోలు కల్చరల్ ,ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. ఒంగోలులోని ఇలింద్ర వారి వీధిలో గల శివ మందిరంలో శ్రీ శంకర బాల భక్త సమాజం ట్రస్ట్ నిర్వహిస్తున్న శివరాత్రి బ్రహ్మోత్సవాల 16రోజుల పండుగను పురస్కరించుకొని శివసాక్షాత్కారంపై పొన్నూరు వేంకట శ్రీనివాసులు ప్రసంగించారు. శివరాత్రి మహోత్సవాలని నాలుగు విధాలుగా నిర్వహించుకోవచ్చని అన్నారు. రోజువారి శివరాత్రి, పక్ష శివరాత్రి,మాస శివరాత్రి, మహాశివరాత్రిగా జరుపుకోవచ్చని వివరించారు. మాఘ మాసంలో బహుళ చతుర్దశి రోజు మహాశివరాత్రిని జరుపుకుంటామని, శివరాత్రి రోజు ఉపవాసం, జాగరణ, శివార్చన శ్రేష్టమైన మని అన్నారు.శివలింగం ఆవిర్భవించిన రోజునే శివరాత్రిగా జరుపుకుంటామని అన్నారు. శివనామం సంచిత, ప్రారబ్ద,ఆగామిక కర్మలను ధ్వంసం చేస్తుందని వివరించారు. విభూది ధారణ ఐశ్వర్యప్రధమని, రుద్రాక్ష ధారణ మోక్షప్రదమని అన్నారు. గత 56 సంవత్సరాలుగా శివ కళ్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న శ్రీ శంకర బాల భక్త సమాజం ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. ముందుగా ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శంకర బాల భక్త సమాజం ట్రస్ట్ అధ్యక్షులు ఇలింద్ర రాంబాబు, సభ్యులు ఇలీంద్ర లక్ష్మీనారాయణ గుప్త, ఇలీంద్ర శ్రీనివాస్, నల్లమల్లి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం



**సింగరాయకొండ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో జరుగుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సోమవారం ప్రారంభమయ్యాయి. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షల కేంద్రాలకు గంట ముందుగానే చేరుకున్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, ఒంగోలు డీఎస్పీ ఆర్. శ్రీనివాసరావు రావు పర్యవేక్షణలో సింగరాయకొండ సిఐ సి.హెచ్ హాజరత్తయ్య,ఎస్.ఐ బి.మహేంద్ర పరీక్ష కేంద్రాలు వద్ద భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు.సింగరాయకొండలోని గురుకుల పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేకంగా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.పరీక్షాకేంద్రాల పరిసరాల్లో గుంపులు గుమికూడకుండా నియంత్రణ చర్యలు తీసుకుంటూ, డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 18 వరకు జరిగే పరీక్షల కాలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్ట చర్యలు కొనసాగనున్నట్లు పోలీసులు తెలిపారు. విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు పోలీసులు తెలిపారు.

### 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణి చేసిన కనుమర్లపూడి వంశీక్రిష్ణ శిరిష



**కొమరోలు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా కోమరోలు మండలం రాజుపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ యం రోజ్ సులోచన అధ్యక్షతన పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం పరీక్షఅట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేసిన కనుమర్లపూడి వంశీక్రిష్ణ శిరిషలకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో భయం లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకు తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.ఈ సందర్భంగా దాత కనుమర్లపూడి వంశీక్రిష్ణ శిరిష మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులకు చదువు ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మస్తాన్ వలి మృతి ఎంతో బాధాకరం



**కొమరోలు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

కొమరోలులోని ఎంపీడీవో కార్యాలయంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న మస్తాన్ వలి అనారోగ్యంతో మృతి చెందడం ఎంతో బాధాకరమని ఎంపీపీ కామూరి అమూల్య, తాటిచర్ల ఎంపిటిసి కామూరి శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. గత రెండు సంవత్సరాల కాల వ్యవధిలో ఇంచార్జ్ ఎంపీడీవోగా ఏవోగా మండలానికి సేవలు అందించిన మస్తాన్ వలి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ఎంపీపీ కామూరి అమూల్య, శ్రీనివాసుల రెడ్డిలు సంతాపం వ్యక్తం చేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో చెన్నారావు, కార్యాలయ సిబ్బంది సంతాపం ప్రకటించారు.

### హెల్మెట్ ధరించకపోతే జరిమానాతో పాటు కేసులు నమోదు



**రాచర్ల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించకపోతే జరిమానా విధించడంతోపాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని రాచర్ల ఏఎస్సైలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మండల కేంద్రమైన రాచర్ల ఫారం బస్టాండ్ వద్ద వారు తమ సిబ్బందితో సోమవారం ముమ్మరంగా వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేకుండా తిరుగుతున్న వాహనాలకు జరిమానా విధించారు. అనంతరం వారు వాహనచోధకులతో మాట్లాడుతూ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని తెలిపారు. హెల్మెట్ ధరించకుండా నడుపుతున్న ద్విచక్ర వాహనదారులను ఆపి జరిమానా విధిస్తూ హెల్మెట్ గురించి అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో పోలీసులు హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

# చెవిలో పువ్వుతో వినూత్న నిరసన

## - జిఓ 36 అమలు చేయాలని సహకార ఉద్యోగుల డిమాండ్



మార్కాపురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త
సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మార్కాపురం పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద కొనసాగుతున్న సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు చెవిలో పువ్వు పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలుపుతూ ప్రభుత్వ దృష్టిని ఆకర్షించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మ బాలనాగయ్య ప్రారంభించి మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. రాష్ట్ర జేఏసీ నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా జిఓ 36 వెంటనే అమలు చేయాలని, 2019, 2024 పీఆర్‌సీలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదంటే కనీసం 50శాతం తగ్గకుండా మధ్యంతర భృతి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రూ.2లక్షల గ్రాట్యుటీ సీలింగ్‌ను ఎత్తివేసి చట్టం ప్రకారం పూర్తి గ్రాట్యుటీ చెల్లించాలని, 2019 తర్వాత నియమితులైన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. సంఘాల లాభనష్టాలతో సంబంధం లేకుండా ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని, రూ.5లక్షల ఆరోగ్య బీమా మరియు రూ.20లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఉద్యోగులు హెచ్చరించారు. సమ్మెకు మద్దతుగా ఏఐటీయూసీ జిల్లా నాయకుడు ఎస్‌కే ఖాసిం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డికెయం రఫీ తదితరులు పాల్గొన్నారు. సహకార సంఘాల ఉద్యోగుల సంఘం నాయకులు పిఎల్ రంగయ్య, ఎర్రారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, చాంద్ బాషా, శేషిరెడ్డి, సయ్యద్ అహ్మద్, షైక్ మహబూబ్ బాషా, ముల్లా మహమ్మద్ రఫీ, అనుమాలశెట్టి రాజేష్, దుద్దెల మల్లికార్జునరెడ్డి, గుత్త పేరయ్య తదితరులు, మార్కాపురం జిల్లాలోని సహకార సంఘాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు





మార్కాపురం, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త
ఈ నెల 25వ తేదీన మార్కాపురం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. మార్కాపురం–తర్లుపాడు రోడ్డులో సాయి బాలాజీ పాఠశాల ఎదుట ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్)నిర్వహించి పరిస్థితులను సమీక్షించారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఐఏఎస్, జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఐపీఎస్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ఎస్‌జీ అదనపు ఎస్పీ ఎస్‌వి రమణ తదితరులు హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. సీఎం హెలికాప్టర్ దిగే ప్రదేశంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, సభా ప్రాంగణంలో గట్టి బందోబస్తు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. సీఎం కాన్వాయ్ రూట్‌ను పరిశీలించిన అధికారులు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతరుల వాహనాలకు వేర్వేరు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని ఎస్పీ పోలీసు అధికారులకు ఆదేశించారు. ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా దోర్నాల మండలంలోని సొరంగాల నుంచి సాగర్ జలాశయానికి నీటిని తరలించే ఫీడర్ కెనాల్ శంకుస్థాపన కార్యక్రమం నేపథ్యంలో గంటావానిపల్లిలో కూడా ముందస్తు భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. హెలిప్యాడ్, వీఐపీ రాకపోకలు, పార్కింగ్ ప్రాంతాలు, బారికేడ్లు తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు,డీఆర్డీఏ పీడీ నారాయణ,డ్వామా పీడీ జోసెఫ్ కుమార్,డీఎస్పీ నాగరాజు, మార్కాపురం సీఐ సుబ్బారావు, వైపాలెం సీఐ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం సభను దిగ్విజయం చేద్దాం

## - సీఎం పర్యటనకు ఘన స్వాగతం పలకండి - ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపు



మార్కాపురం, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త
మార్కాపురం పట్టణంఈనెల 25వ తేదీన మార్కాపురం పట్టణంలోని తర్లపాడు రోడ్‌లో సాయి బాలాజీ స్కూల్ ఎదుట ప్రాంగణంలో నిర్వహించ నున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభను విజయవంతం చేయాలని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో మార్కాపురం పట్టణం, మార్కాపురం మండలం, తర్లపాడు మండలాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర మాజీ నీటిపారుదల శాఖ మంత్రి, సీనియర్ నాయకులు దేవినేని ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా మార్కాపురం విచ్చేసిన ముఖ్యమంత్రికి అప్పట్లో ప్రజలు అపూర్వ స్వాగతం పలికారని గుర్తుచేశారు. అదే సమయంలో మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటిస్తానని ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే అమలు చేసి మాట నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం 12గంటలకు ముఖ్యమంత్రి మార్కాపురం రానున్న నేపథ్యంలో, మునుపెన్నడూ లేని విధంగా ప్రజలు భారీగా హాజరై ఘన స్వాగతం పలకాలని కోరారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం మరియు మార్కాపురం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రజల సహకారం అత్యవసరమని అన్నారు. తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున సభకు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# క్రీడలు వ్యక్తిత్వ నిర్మాణానికి బలమైన పునాది

## - కిట్స్ కళాశాల కార్యదర్శి మరియు ప్రతినిధి శ్రీ అన్నా కృష్ణ చైతన్య



మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త
క్రీడలు కేవలం గెలుపుఓటములకు పరిమితం కావని, అవి వ్యక్తిత్వ నిర్మాణానికి బలమైన పునాది అని కిట్స్ కళాశాల కార్యదర్శి మరియు ప్రతినిధి శ్రీ అన్నా కృష్ణ చైతన్య పేర్కొన్నారు. విద్యా రంగంలో విశిష్ట గుర్తింపు పొందిన కృష్ణ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మార్కాపురం ఆధ్వర్యంలో సోమవారం నుండి నిర్వహిస్తున్న కిట్స్ కేప్ 2కె26 – జిల్లా స్థాయి క్రీడోత్సవాల ఘన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులు, విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో జరిగిన ఈ ప్రారంభోత్సవం వైభవంగా సాగింది. సంస్థ కార్యదర్శి మరియు ప్రతినిధి అన్నా కృష్ణ చైతన్య ముఖ్య అతిథిగా హాజరై క్రీడోత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నా కృష్ణ చైతన్య మాట్లాడుతూ క్రమశిక్షణ, సమయపాలన, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు క్రీడల ద్వారా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. జిల్లాలోని యువ క్రీడాకారులకు ఉత్తమ వేదికగా కిట్స్ నిలుస్తుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యలోనే కాక క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి సమగ్ర అభివృద్ధి సాధించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన శరీరం విద్యలో విజయం సాధించడానికి కీలకమని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. రంగనాయకులు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ఒత్తిడిని తగ్గించే శక్తివంతమైన సాధనమని వివరించారు. కిట్స్ కేప్ 2కె26 కన్వీనర్ రామ్మోహన్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రమాణాలతో పోటీలను నిర్వహించేందుకు క్రీడా కమిటీ సమన్వయంతో కృషి చేసిందని తెలిపారు. విద్యార్థులు చూపిన క్రమశిక్షణ ప్రశంసనీయమని అన్నారు. బాలుర విభాగంలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, 100 మీటర్ల పరుగుపందెం మరియు బాలికల విభాగంలో కబడ్డీ, పరుగుపందెం, చెస్, క్యారమ్ డబుల్స్ పోటీలు నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వసతి మరియు భోజన సదుపాయాలు కల్పించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా కమిటీ సభ్యులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి అంబటి రాంబాబును మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి నాగార్జున



సంతనూతలపాడు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త
గుంటూరులోని మాజీ మంత్రి వైసీపీ సీనియర్ నాయకులు, కాపునేత అంబటి రాంబాబును వారి గృహంలో సోమవారం నాడు మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఒక కేసులో అరెస్టై విడుదలైన మాజీ మంత్రి అంబటి రాంబాబును ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున కలిసి ముచ్చటించారు. మాజీ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంతో మాజీ మంత్రి నాగార్జున మాజీ మంత్రి రాంబాబును కలిశారు.

# చంద్రబాబు పర్యటనకు మార్కాపురంలో విస్తృత ఏర్పాట్లు

## - జిల్లా ఇంచార్జి కలెక్టర్ పి రాజాబాబు అధికారులకు దిశానిర్దేశం

## - సాయి బాలాజీ పాఠశాల ఎదుట 25న బహిరంగ సభ

## - హెలిప్యాడ్, పార్కింగ్, బందోబస్తు ఏర్పాట్లు పటిష్టం

## - అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశం




మార్కాపురం, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త
మార్కాపురం జిల్లా కేంద్రంలో ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు హాజరు కానున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని మార్కాపురం జిల్లా ఇంచార్జి కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. మార్కాపురం పట్టణంలోని సాయిబాలాజీ పాఠశాల ఎదుట ఏర్పాటు చేయనున్న సభస్థలాన్ని సోమవారం ఉదయం కలెక్టర్ పి.రాజాబాబు,జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏ శాఖకు కేటాయించిన విధులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థంగా నిర్వహించాలని సూచించారు. హెలిప్యాడ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయడంతోపాటు అవసరమైన బ్యారికేడింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి విచ్చేసే వీఐపీలు, అధికారులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పార్కింగ్, ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని పోలీసు శాఖకు సూచించారు. సభా ప్రాంగణంలో సీటింగ్ అరేంజ్మెంట్స్, తాగునీటి సదుపాయం, మెడికల్ క్యాంపు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు సముచితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని అవసరమైన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గాల వారీగా వచ్చే ప్రజలకు వేర్వేరు పార్కింగ్ ప్రాంతాలను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పరిశీలనలో ఇంచార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, డీఆర్డీఏ పీడీ నారాయణ, డ్వామా పీడీ జోసెఫ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలు పట్టాలు ఇవ్వాలని రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా



సంతనూతలపాడు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త
గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సంతనూతలపాడు మండలంలోని మైనంపాడుకు చెందిన ఎస్టీ(యానాదులు)లు సోమవారం మండల రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీ కాలనీ వాసులు మాట్లాడుతూ మైనంపాడు గ్రామ పరిధిలో గ్రామానికి పడమర వైపునున్న గొర్లడొంక వద్ద మార్జిన్లో గత 40 సంవత్సరాలుగా సుమారు 80 కుటుంబాల వారు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నామని తమకు ఇంత వరకు ఇంటి స్థలాలు ఇవ్వలేదని వాపోయారు. 2014 సంవత్సరంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం కొంత మందికి ఇంటి స్థలాలు, పట్టాలు ఇచ్చారని, అయితే వాటిని వెనక్కి తీసుకున్నారని వారు తెలిపారు. మళ్లీ వైసీపీ జగన్ ప్రభుత్వ కాలంలో మైనంపాడు నుండి సంతనూతలపాడు మార్గమధ్యంలోనున్న గుళ్లవాగు ప్రాంతంలో ఇళ్ల స్థలాల పట్టాలిచ్చారని, అయితే అవి నివాసయోగ్యం కాని స్థలాలని వారు వెల్లడించారు. గుళ్లవాగు ప్రాంతమంతా ఉప్పునీటితో నిండి ఉందని, ఆ ప్రాంతంలో పునాదులు తీసినా నీరు ఊరుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం రోడ్డుకు ఒక కిలోమీటరు దూరంలో ఉందని వారు తెలిపారు. నివాస యోగ్యమైన ప్రాంతంలో నివాస స్థలాలకు పట్టాలు ఇవ్వాలంటూ వారు కోరారు. ఎస్టీ కాలనీ వాసులకు ఈ సందర్భంగా సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు తెలిపారు. అనంతరం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామ్‌తేజ్‌కు వారు వినతిపత్రాన్ని సమర్పించారు. తదుపరి తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణ రెడ్డితో ఫోన్లో మాట్లాడారు. దానికి స్పందించిన తహసీల్దార్ బుధవారం తనను కలవాలని ఎస్టీలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, జిల్లా కమిటీ సభ్యులు బంకా సుబ్బారావు, వ్యకాసం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకులు తన్నీరు సుబ్బారావు, ఎస్టీలు రాధ, పెంచలయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ, వాటి అనుబంధ రంగాలకు 50 శాతం నిధులు కేటాయించాలి

## - ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత



కొనకనమిట్ల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త
వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు 50 శాతం నిధులు బడ్జెట్లో కేటాయించి, రైతును ఆదుకోవాలని కోరుతూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఉప తహసీల్దార్ అరుణకు వినతిపత్రం అందజేశారు. అన్నదాత సుఖీభవ పథకానికి బడ్జెట్లో నిధులు తగ్గించారని, నూతన కౌలు చట్టాన్ని అమలు చేయాలని,ఉచిత పంట భీమా పథకాన్ని పునరుద్ధరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏపీ రైతు సంఘం కార్యదర్శి పి.కొండయ్య, నాయకులు కే.కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ఏ.శ్రీను, సిద్దయ్య తదితరులు ఉన్నారు.

# వైసీపీ గ్రామ కమిటీల నియామక పత్రాల అందజేసిన మూలే మాలకొండారెడ్డి



కనిగిరి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త
కనిగిరి స్థానిక కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్‌ను సోమవారం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ కమిటీలకు సంబంధించిన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయిలో కమిటీల పాత్ర కీలకమని, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని దద్దాల నారాయణ యాదవ్ సూచించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మూలే మాలకొండారెడ్డి, షేక్ పాచ్చా సన్నీ, గోబ్బిళ్ళ శ్రీనివాసులు యాదవ్, శ్యామల సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు

## - సెల్ ఫోన్‌తో డ్రైవింగ్ ప్రమాదకరం



కనిగిరి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త
కనిగిరి పట్టణంలో ట్రాఫిక్ నిబంధనల అమలులో భాగంగా పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్(ఆర్‌సీ), ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ(పీయూసీ) వంటి ధృవీకరణ పత్రాలతోనే వాహనాలు నడపాలని సూచించారు. ఎస్ఐ జి.సందీప్ ఆధ్వర్యంలో ఏఎస్సై కే.కోటేశ్వరరావు, ఇతర పోలీసు సిబ్బంది వాహనాలను తనిఖీ చేసి అవసరమైన పత్రాలు పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై సందీప్ మాట్లాడుతూ మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని స్పష్టంగా హెచ్చరించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ప్రమాదకరమని, ఇది రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు వినియోగించడం వంటి ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత కోసం పోలీసులు చేపడుతున్న ఈ తనిఖీలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త
దర్శి పట్టణం కురిచేడు ఒడ్డులోని దర్శి మార్కెట్ యార్డు నందు సొసైటీ ద్వారా కందుల కొనుగోలు కేంద్రాన్ని దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సోమవారం ప్రారంభించారు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, మార్క్ ఫెడ్ డీఎం హరికృష్ణ, మార్కెట్ యార్డ్ కార్యదర్శి పద్మా శేఖర్, సూపరింటెండెంట్ మస్తాన్‌రావు, దర్శి సొసైటీ అధ్యక్షులు, టీడీపీ సీనియర్ నాయకులు కలవకొలను చంద్రశేఖర్,దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి–సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ,ముండ్లమూరు, తాళ్లూరు మండలాల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వరరెడ్డి, దర్శి పట్టణ టీడీపీ అధ్యక్షులు చిన్న, నీటి సంఘం డీసీ అధ్యక్షులు కామిరెడ్డి వెలుగొండారెడ్డి, బీజేపీ నాయకులు తిండి నారాయణరెడ్డి,టీడీపీ గొర్రె సుబ్బారెడ్డి, నాయకులు బొగ్గవరపు సుబ్బారావు, అచ్యుత ప్రకాష్, సింగంశెట్టి మల్లి, దర్శి మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు క్లస్టర్, యూనిట్ , బూత్ వార్డు అధ్యక్షులు, కూటమి శ్రేణులు ఉన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన చీరాల ఆర్డీఓ



వేటపాలెం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త
వేటపాలెం మండలం వేటపాలెం గ్రామంలోని బీబీహెచ్ జూనియర్ కళాశాలను రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్‌నాయుడు విసిట్ చేశారు. ఇంటర్మీడియట్ పరక్షల ప్రారంభ నేపథ్యంలో సాధారణ తనిఖీలో భాగంగా ఆర్‌డీఓ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ భద్రతా ఏర్పాట్లును సమగ్రంగా పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు తగిన సౌకర్యాలు ఖచ్చితంగా కల్పించాలని సూచించారు. రెవెన్యూ సిబ్బందితో పాటు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నాగరత్నమ్మ దశదిన కర్మలో పాల్గొన్న మాజీ మంత్రి మేరుగ



నాగులుప్పలపాడు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త
నాగులుప్పలపాడు మండలం బ్రాహ్మణ నిడమానూరు గ్రామ ఉప సర్పంచ్ గంధ్ర రమణారెడ్డి మాతృమూర్తి గంధ్ర నాగరత్నమ్మ దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలవరపు శ్రీమన్నారాయణ, ఎంపీపీ నల్లమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు మారెళ్ల బంగారుబాబు, సీనియర్ నాయకులు పరంధామరెడ్డి, వైస్ సర్పంచ్ గంధ్ర రమణారెడ్డి, సర్పంచ్ వడ్డెముక్కల శ్రీనివాసరావు,రాష్ట్ర మేధావుల సంఘం సెక్రటరీ కంచర్ల సుధాకర్‌రావు, పోతవరం సర్పంచ్ శీలం సురేష్, అంజిరెడ్డి, వైసీపీ నాయకులు, అనుబంధవిభాగాల నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కందుకూరులో అంగన్‌వాడీల ధర్నా

## - కనీసం వేతనం రూ.26 వేలుకి విజ్ఞప్తి



కందుకూరు ఫిబ్రవరి 23,ప్రభాతవార్త
అంగన్‌వాడీ సిబ్బంది తమ సమస్యల పరిష్కారం నిమిత్తం సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కందుకూరులో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటీయూ నేతలు జీవీబి కుమార్,గౌస్‌లు మాట్లాడుతూ సిబ్బందికి కనీసం వేతనంగా నెలకు రూ.26వేలు చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. పలు డిమాండ్లనిమిత్తం సీఐటీయూ పర్యవేక్షణలో ఆ.ప్ర.అంగన్‌వాడీ వర్కర్స్‌మరియు హెల్పర్స్ యూనియన్ (సిఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం ధర్నాకార్యక్రమం నిర్వహించారు. స్థానిక సీడీపీవో కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ దర్నా శిబిరంలో సీఐటీయూ నేతలు గౌస్,జీవీబీ కుమార్‌లు పాల్గొని తమ సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సిబ్బంది సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్షురాలు కె.రాజేశ్వరి మాట్లాడుతూ చిరుద్యోగులమైన తమ సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిష్కరించాలని కోరారు. ప్రధానంగా ప్రీస్కూల్స్‌ను బలోపేతం చేయాలన్నారు. అర్బన్ రూరల్ తేడాలు లేకుండా సంక్షేమపథకాలు అమలు చేయాలన్నారు. ప్రాజక్టుల్లో ఖాళీగా ఉన్న 164సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరాచేస్తున్న బియ్యం కందిపప్పు,ఆయిల్‌లనాణ్యతాప్రమాణాలను పెంచాలన్నారు. సిబ్బందికిచెల్లించు గ్రాట్యుటీకు సంబంధించిన విధివిదానాలను ఖరారు చేయాలన్నారు. చిన్నారుల ఆరోగ్యం దృష్ట్యా మే నెలను సెలవుగా ప్రకటించాలని రాజేశ్వరి సూచించారు. పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలన్నారు. సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని కోరారు. ప్రీస్కూలు పిల్లలంతా అంగన్‌వాడీ కేంద్రాలలోనే ఉండాలని జీవో ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రహంతున్నీసాతోపాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కందుకూరులో సంత గాడ్గే బాబా జయంతి



కందుకూరు ఫిబ్రవరి 23,ప్రభాతవార్త
ప్రముఖ సామాజిక సంఘసంస్కర్త సంత్ గాడ్గే బాబా జయంతి కార్యక్రమాన్ని సోమవారం కందుకూరు పట్టణంలోని పడమటి రజకపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు రజకసంఘనేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ రజకసంక్షమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రజకసంఘం అధ్యక్షుడు చిట్యాల శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధులుగా ఉపాధ్యాయ రాష్ట్రసంఘనేత కల్లగుంట మోహన్‌రావు, పొగాకుబోర్డు రిటైర్డ్ అధికారి బీమవరపు బుచ్చయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ సంత్‌గాడ్గే సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. బుచ్చయ్య మాట్లాడుతూ గాడ్గేబాబా జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. యువత ముందుకురావాలని పిలుపునిచ్చారు. చిట్యాల శ్రీనివాసులు మాట్లాడుతూ బాబా జీవితం సామాజిక సేవకి అంకితం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి కొచ్చర్ల మాలకొండయ్య రజకసంఘనేత కొచ్చర్ల వెంకటేశ్వర్లుతోపాటు పలువురు పాల్గొన్నారు

# ఫేక్ రిజిస్ట్రేషన్‌ను రద్దుపరచండి

## - రహదారిని అక్రమణలనుంచి విడిపించండి

## - గ్రీవెన్స్‌లో ఉలవపాడు ముస్లింల ఆందోళన



కందుకూరు ఫిబ్రవరి 22,ప్రభాతవార్త
ఉలవపాడుకు కొత్తూరుకి చెందిన సుమారు 50మంది ముస్లింలు తమ దారి సమస్య పరిష్కారం నిమిత్తం సోమవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయానికి విచ్చేశారు. ఆయన కార్యాలయంలో లేకపోవడంతో కార్యాలయ అధికారి ప్రసన్నలక్ష్మికి తమ ఘోదు వెళ్లబుచ్చారు. తమ నివాసాల వద్దగల సుమారు 150కుటుంబాలకు చెందిన రాజబాటగా ఉన్న దారిని,గోడపక్కన గల కాలువను మద్దసాని నవీన్‌క్రిష్ణ, మల్లు ప్రసాద్‌లు ఆక్రమించుకొన్నారన్నారు. మా ఇళ్ల ముందున్న సిమెంట్‌రోడ్డును సైతం రిజస్టర్ చేయించుకున్నారని ఆరోపించారు. ఆ ఫేక్ రిజస్టర్‌తో తమను ఆ రహదారిని నడవనీయడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం ఇతరులుకు తిరిగి మరలా అమ్మచూపుతున్నారని ఆరోపించారు. ఈమేరకు వినతిపత్రం అందచేశారు. గత 50ఏళ్లుగా ఈ దారిన తాము రాకపోకలు చేస్తున్నామని వివరించారు. ఇటీవల కాలంలో మమ్ములను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. తమ పలుకుబడితో ముస్లింలమైన మమ్ములను తీవ్ర ఇబ్బందులుకు గురిచేస్తున్నారని ఖయ్యం అమీర్‌తోపాటు పలువురు ఆరోపించారు. ప్రస్తుతం దారిన రానివ్వడం లేదని కాలువ తీస్తున్నారని ఆరోపించారు. తప్పుడు రిజస్ట్రేషన్‌ను రద్దుపరచాలని డిమాండ్ చేశారు. రాజబాటను యథతదంగా కొనసాగించాలని వారు అధికారిణికి విజ్ఞప్తిచేశారు.

# కందుకూరులో సచివాలయ ఉద్యోగుల కొవ్వొత్తుల ర్యాలీ



కందుకూరు ఫిబ్రవరి 23,ప్రభాతవార్త
కందుకూరు పట్టణంలోని ప్రధానవీధుల్లో సోమవారం స్వర్ణ వార్డ్ స్వర్ణ గ్రామ కందుకూరు డివిజన్ సచివాలయ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో సచవాలయ ఉద్యోగులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. విధినిర్వహణలో ప్రభుత్వం వివిధ రకాలైన సర్వేలు పేరుతో తమను శారీరక మానసిక వత్తిడికి గురిచేస్తుందని పలువురు యూనియన్ అధ్యక్షకార్యదర్శులు వీరయ్య, రాంబాబులు ఆవేదన వ్యక్తం చేశారు. వాలంటీర్ విధులను సైతం సచివాలయ ఉద్యోగులకి అప్పగించి ప్రతిరోజూ టార్గెట్లు విధించించడం వలన మానసిక వేదనకు గురైనట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. ఇందులో బాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 70 మంది ఉద్యోగులు తీవ్ర మానసిక ఆందోళనకు గురై ఆకస్మిక మరణం చెందారని వివరించారు. వీరి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఉద్యోగుల మరణాన్ని నిగ్గుతేల్చేందుకు విచారణ కమీషన్ వేయాలన్నారు. అదేవిధంగా చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు తక్షణమే న్యాయం చేయాలన్నారు. తగిన ఆర్థికభరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సచివాలయ ఉద్యోగులకు వాలంటీర్ విధులను అప్పగిస్తూ విడుదల చేసిన జీవోలను వెంటనే రద్దుచేయాలని డిమాండ్‌చేశారు. అలాగే సచివాలయ ఉద్యోగులకు కల్పించాల్సిన ప్రమోషన్స్‌ను, సీనియారిటీ లిస్ట్ ప్రకటించాలని వీరయ్య రాంబాబులు కోరారు.

8_8.qxd 2/24/2026 12:07 AM Page 1



## ఆరోగ్యానికి ముప్పు .. కల్తీ పాలపై కనిగిరి జాగ్రత్త..!



**కనిగిరి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గ ప్రజలు కల్తీ పాల విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలోని రాజమహేంద్రవరంలో ఇటీవల కల్తీ పాలు వినియోగం కారణంగా పలువురు అస్వస్థతకు గురై, నలుగురు ప్రాణాలు కోల్పోయిన ఘనట తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఈ సంఘటన నేపథ్యంలో కనిగిరిలో కూడా పాల నాణ్యతపై కట్టుదిట్టమైన నిఘా అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. లాభాపేక్షతో కొందరు పాలలో నీరు, రసాయనాలు లేదా హానికర పదార్థాలు కలిపి విక్రయించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి కల్తీపాలు, వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి ఆహార విషబాధ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉంది. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణీలు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశముందని వైద్యులు సూచిస్తున్నారు.

### ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు :

లైసెన్సు పొందిన డెయిరీలు లేదా విశ్వసనీయ బ్రాండ్ల నుంచే పాలు కొనుగోలు చేయాలి. ప్యాకెట్‌పై తయారీ తేదీ, గడువు తేదీ, సీల్ సరిగా ఉన్నాయో లేదో పరిశీలించారు. పాలు మరగించినప్పుడు అసహజ వాసన, రంగు మార్పు, గడ్డకట్టడం కనిపిస్తే వినియోగించరాదు. తెరిచి విక్రయించే పాలు కొనుగోలు చేసే సమయంలో శుభ్రత ప్రమాణాలు గమనించాలి. పాలు తాగిన అనంతరం అస్వస్థత లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలి. అనుమానస్పదంగా విక్రయించే వారిపై మున్సిపల్ లేదా ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇవ్వాలి.

### అధికారులు తనిఖీ చేయాలి :

కనిగిరి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, కల్తీ పాలు తయారు చేసే చోట నిఘా ఏర్పాటు చేయాలి. ఎవరైనా కల్తీ పాలు తయారు చేస్తుంటే అటువంటి వారిని చట్టప్రకారం శిక్షించాలి. పాల నాణ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వినియోగదారుల్లో చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం రక్షించుకోవడం అందరి బాధ్యత. అప్రమత్తతే కల్తీ పాల ముప్పును అరికట్టగలదు.

## మాచవరం జడ్పీ పాఠశాలలో మత్తు పదార్థాలపై అవగాహన

### - రిటైర్డ్ ఉపాధ్యాయుల ప్రేరణ తరగతులు



**కనిగిరి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

మాచవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ రిటైర్డ్ ఉపాధ్యాయులు షేక్ ఖాజా హుస్సేన్, వంటిపెంట మాలకొండారెడ్డి ప్రేరణాత్మక తరగతులు నిర్వహించారు. విద్యార్థి దశలో మాదకద్రవ్యాలు, మత్తు పానీయాల వంటి దుష్ప్రవర్తనలకు దూరంగా ఉండాలని, అలవాట్ల భారిన పడితే భవిష్యత్తు దెబ్బతింటుందని వారు సూచించారు. ఈ వయస్సు నుంచే స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరుచుకుని, క్రమ శిక్షణతో చదువుతూ ఉన్నత స్థానాలకు చేరాలని ప్రేరేపించారు. విద్యార్థులు మంచి అలవాట్లు అలవరుచుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా షేక్ ఖాజా హుస్సేన్ పాఠశాల అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా రూ.5000 విరాళాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌కే సంధాని భాషాకు అందజేశారు. ఆయన సేవా భావాన్ని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్ నారాయణ, రుషేంద్ర, ఏ.శ్రీనివాసులు, బి.శ్రీనివాసులురెడ్డి, వయోలా, రమా, విజయలక్ష్మీ, సిద్దారెడ్డి, రామకృష్ణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆకలికి ఆపన్న హస్తం.. ఆవేదనకు ఆత్మీయత

### - కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి సోమవారం స్నేహహస్తం సేవా స్ఫూర్తి





**కనిగిరి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సోమవారం మానవత్వం పరిమళించింది. ఆకలితో అలమటించే రోగులు, వారి బంధువులు, ఆశ్రయం లేని పేదవారికి స్నేహహస్తం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి కల్పిస్తూ ఆపన్న హస్తం దాచి నిలిచింది. ట్రస్టు సభ్యులు స్వయంగా భోజనం వడ్డిస్తూ, ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా మాట్లాడి, ప్రేమతో పరామర్శించారు. కేవలం అన్నదానం కాదు. మనసును తాకే మానవత్వం ఈ కార్యక్రమంలో స్పష్టంగా కనిపించింది. ఆసుపత్రిలో చేరిన రోగులకు, వారి బంధువులకు ఈ సేవ ఓ ధైర్యం, ఓ ఆదరణగా నిలుస్తోంది. ఈ సందర్భంగా ట్రస్టు కన్వీనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ పేదవారికి ఆహారం అందించడం మనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోంది. మనం చేసే చిన్న సహాయం కూడా ఎన్నో కుటుంబాల్లో ఆశను నింపగలదు. ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తూ మరెందరికో ఉపశమనం కలిగించాలనేది మా సంకల్పం అని పేర్కొన్నారు. ప్రతి సోమవారం జరిగే ఈ అన్నదాన కార్యక్రమంతో ఆసుపత్రి పరిసరాల్లో మానవత్వం మురిసిపోతోంది. భోజన వసతి లేక ఇబ్బందులు పడే పలువురు పేదవారు ఈ సేవలతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, స్నేహహస్తం సభ్యులు శివశంకర్, మీరా మొహిద్దీన్, బాల చెన్నయ్య, కిషోర్ బాబు, కాశీం పీరా, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఐదవ సెమిస్టర్ ఫలితాలు

### - జీసీ అండ్ వైపీఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థుల మెరిసిన ప్రతిభ

















**కనిగిరి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం విడుదల చేసిన 2025 నవంబర్ ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో కనిగిరికి చెందిన జీసీ అండ్ వైపీఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనపరిచారు. మూడో సంవత్సరం విద్యార్థులు తమ తమ విభాగాల్లో అత్యుత్తమ జీపీఏ సాధించి కళాశాలకు గౌరవం తీసుకొచ్చారు. మూడో సంవత్సరం బీఎస్‌సీ(బోటనీ) విభాగంలో చెరకూరి సాయి లక్ష్మీ ఇంద్రాణి 8.95/10 జేపీఏతో ప్రధమ స్థానం(టాప్-1) సాధించారు. మూడో సంవత్సరం బీఎస్‌సీ(అగ్రికల్చర్) విభాగంలో గొరిగే శ్రీఉష 8.70/10 జీపీఏతో టాప్ 1 గా నిలిచారు. మూడో సంవత్సరం బీఎస్సీ (కంప్యూటర్) విభాగంలో షేక్ నస్రీన్ 8.67/10 జీపీఏతో ప్రధమ స్థానాన్ని దక్కించుకున్నారు. మూడో సంవత్సరం బికామ్(కంప్యూటర్స్) విభాగంలో యర్రబల్లి రాజ్ కమల్ 8.27/10 జీపీఏతో టాప్ 1 సాధించారు. మూడో సంవత్సరం బీఏ(పాలిటిక్స్) విభాగంలో వేసపోగు మరియదాసు 7.97/10 జీపీఏతో ప్రధమ స్థానంలో నిలిచారు. మూడో సంవత్సరం బీఏ(ఎకనామిక్స్) విభాగంలో యర్రబల్లి కీర్తిప్రియా 7.58/10 జీపీఏతో టాప్1 గా నిలిచారు. అదే విధంగా మూడో సంవత్సరం బీసీఏ విభాగంలో మాసిపోగు ప్రవీణ్ కుమారు 7.38/10 జీపీఏతో ప్రధమ స్థానం సాధించారు. మూడో సంవత్సరం బీఏ(హిస్టరీ) విభాగంలో పిట్టల కావేరి 7.35/10 జీపీఏతో టాప్ 1గా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.మధు, కరస్పాండెంట్ ఏలూరి సుబ్బారావు, విద్యార్థులను అభినందిస్తూ అధ్యాపకుల శ్రద్ధ మార్గదర్శకత, విద్యార్థుల కృషి వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంతో కళాశాల వర్గాల్లో ఆనందం వెల్లివిరిసింది.

## 25న మార్కాపురంలో జరిగే సీఎం సభను జయప్రదం చేయాలి

### - మార్కాపురం ఎమ్మెల్యే కందుల



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

ఈ నెల 25న మార్కాపురం పట్టణానికి ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరవు తున్నారని, నిర్వహించే బహిరంగ సభకు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ప్రజలు తరలి రావాలని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కోరారు. సోమవారం పొదిలి పట్టణంలో పొదిలి, కొనకనమిట్ల మండలాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ప్రకటించిన జిల్లా ప్రధాత నారా చంద్రబాబునాయుడు ఈనెల 25వ తేదీ బుధవారం ఉదయం 11గంటలకు మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులోని సాయిబాలాజీ స్కూల్ ఎదురుగా నిర్వహించే బహిరంగ సభకు హాజరవుతారని, సభ విజయవంతానికి తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొదిలి, కొనకనమిట్ల మండలాల టీడీపీ కన్వీనర్లు అంజిరెడ్డి, ముల్లా కుద్దుస్, మోరబోయిన బాబురావు, పొదిలి ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమాంస, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, వెలుగొండ ఆలయ చైర్మన్ కుందురు కాశిరెడ్డి, నాయకులు కాటూరి పెద్దబాబు, తాతిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, రసూల్ పలువురు, మైనార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రభుదాసు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు



**దర్శి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

దర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ యార్డు అసిస్టెంట్‌గా పని చేస్తున్న గర్నెపూడి ప్రభుదాసు అతని ఉద్యోగ విధులు 60 సంవత్సరాలు పూర్తి అయినందున ఉద్యోగ విధుల నుండి పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా వారిని వారి సతీమణిని చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు శాలువాలు కప్పి పూలదండలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్నెపూడి ప్రభుదాసు 1997లో ఉద్యోగ విధుల్లో చేరి 30 సంవత్సరాల పాటు మార్కెట్ కమిటీకి సేవలందించారని తెలియజేశారు. అలాగే వారు పదవీ విమరణ అనంతరం కూడా వారి కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవితాంతం గడపాలని కోరియున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి పి.పద్మ శేఖర్, సూపర్ వైజర్లు టి.మస్తాన్‌రావు, పి.కపిల్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్ మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు



**దర్శి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

దర్శి మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ రావినూతల తెల్లయ్య (మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు స్వగ్రామం) అనారోగ్యంతో మరణించగా రామచంద్రాపురం గ్రామానికి వెళ్లి రావినూతల తెల్లయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన దర్శి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ పనిదపు వెంకటరామయ్య, మాజీ సర్పంచ్ గొర్రె సుబ్బారెడ్డి, బోధనంపాడు సర్పంచ్ పుల్లలచెరువు రామాంజనేయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూతెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుంచి ఒకేపార్టీలో కొనసాగుతూ రామచంద్రపురం సర్పంచ్‌గా పని చేసి ఈ రోజు మృతి చెందిన తెల్లయ్య కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీబీఆర్‌సీ ఆధ్వర్యంలో తోపుడు బండ్లు, రిక్షా బండ్లు పంపిణీ



**దర్శి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

దర్శి మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు డీబీఆర్‌సీ ఆధ్వర్యంలో దర్శి నియోజకవర్గ కన్వీనర్ గుంటూరు నాగమణి అధ్యక్షతన తోపుడు బండ్లు, రిక్షా బండ్ల పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పి.కల్పన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దళిత బహుజన రిసోర్సు సెంటర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇటువంటి పేదలను గుర్తించి వారి జీవన సాధనకు బండ్లు పంపిణీ చేయడం వారి జీవితాల్లో వెలుగును నింపుతున్న డీబీఆర్‌సీ ముందు ముందు ఇంకా ఇటువంటి కార్యక్రమాలు చేయాలని డీబీఆర్‌సీ కి మాత్రమే సాధ్యమవుతుంది. దర్శి, కురిచేడు మండలాలలో ఉన్నటువంటి చిరు వ్యాపారస్తులకు బండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ లీడర్స్ స్థానిక లీడర్స్ పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు ఊసే మరచిన రాష్ట్ర ప్రభుత్వం



**దర్శి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

పేదలకు ఇస్తామన్న ఇళ్ల స్థలాల హామీని రాష్ట్ర ప్రభుత్వం మరచిపోయిందని సీపీఐ దర్శి నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఆర్.కరుణానిధి అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దర్శి తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కరుణానిధి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని ఎన్నికల వాగ్దానంలో హామీ ఇచ్చి ఒక్కరికి కూడా ఇచ్చినటువంటి దాఖలాలు లేవని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు స్థలాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ దర్శి పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, అంజమ్మ, రాములమ్మ, రిబ్కా, సుశీల తదితరులు పాల్గొన్నారు.

### నిశ్చితార్ధ వేడుకల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



**దర్శి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

దర్శి కురిచేడు రోడ్డులోని పీటీఎస్ కళ్యాణ మండపంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెకోట హరీష్ కుమార్తె నిశ్చితార్ధానికి హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వెన్నపూస వెంకటరెడ్డి, ఇత్తడి దేవదానం, సోము దుర్గారెడ్డి, కర్ణ విజయభాస్కర్‌రెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, బండి గోపాల్‌రెడ్డి, ముత్తినీడి సాంబశివరావు, కొల్ల ఉదయ్ భాస్కర్, షేక్ సైదా, కోరె సుబ్బారావు, అలవల అంజిరెడ్డి, పొనుగంటి రామ్మోహన్, యాతం రమణారెడ్డి, అన్నవరపు రవి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీని సందర్శించిన డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు



**ముండ్లమూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలని సోమవారం జిల్లా వైద్యాధికారి డీఎంహెచ్ఓ టి.వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ చికెన్ ఫాక్స్ వంటి వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు ఎం.జాస్మిన్, జై.వెంకటేశ్వర్‌రెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపాల్ ఆవుల సునీత, హెల్త్ సూపర్‌వైజర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రబడ్జెట్‌లో రైతు సంక్షేమానికి తూట్లు

### - రైతుసంఘం నేత సురేష్



**కందుకూరు ఫిబ్రవరి 23,ప్రభాతవార్త**

2026-27 రాష్ట్రబడ్జెట్ కేటాయింపులో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశారని ఆ.ప్ర.రైతుసంఘం కందుకూరు నేత బూసి సురేష్‌బాబు అన్నారు. ఇప్పటికైన దేశానికే వెన్నెముకైన రైతు సంక్షేమానికి అత్యధికప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సురేష్ వార్త ప్రతినిధితో మాట్లాడుతూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఈ నెల 14న అసెంబ్లీలో 2026-27కి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి తీవ్ర నిరాశకల్పించారన్నారు. రూ.3.33లక్షల కోట్లకు గానూ, కేవలం4.31శాతంతో సరిపెట్టారన్నారు. తద్వారా గ్రామీణ వ్యవసాయరంగం తీవ్రనష్టంకు గురికానుందన్నారు. అన్నదాత సుఖీభవకు గతంలోరూ.9,400కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.6,660కోట్లుతో సరిపెట్టారన్నారు. కౌలురైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించినట్లు తెలిపారు. ధరల స్థిరీకరణకు నామమాత్రం కేటాయింపు సరికాదన్నారు. ఉచిత పంటలబీమా ఊసే లేదన్నారు. అనుబందరంగాలని నిర్లక్ష్యంచేశారని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా వ్యవసాయరంగానికి10శాతం నిధులు కటాయించా లన్నారు. గత ఏడాది బకాయి రూ.27,500కోట్లు విడుదల చేయాలన్నారు. కౌలు రైతులకు రావాల్సిన రూ.3,500కోట్లను అకౌంట్లులో జయచేయాలన్నారు. ఎన్నికల హామీ మేరకు నూతన కౌలుదారీ చట్టం అమలు చేయాలన్నారు. ధరల స్థిరీకరణకు రూ5వేల కోట్లు మైనర్ ఇరిగేషన్‌కు, సాగునీట ప్రాజక్టులకు, నిర్వాసితులకు, ఆత్మహత్యలకు పాల్పడినవారిని ఆదుకునేందుకు నిధులు కేటాయించాలన్నారు. అదేవిధంగా కేంద్రప్రభుత్వం నుంచి బారీగా నిధులు రాబట్టడానికి కృషిచేయాలని సురేష్‌అన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతు ప్రతినిధులు ఉన్నారు.

## మానవతా సేవకు అభినందనీయం

### - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

పేదలకు ఆర్థిక సహాయం అందించడం మానవతాసేవకు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి పట్టణంలోని దేవాంగ నగర్ నందు నివసిస్తున్న షేక్ అమీనాభి 60 సంవత్సరాలు అనారోగ్యం కారణంగా మరణించింది. వీరి కుటుంబం నిరుపేద కుటుంబంగా ఉండగా మానవతా సేవ వారిని సంప్రదించగా చనిపోయిన అమీనాభి మట్టి ఖర్చులకు నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ చేతుల మీదుగా అందించడం జరిగింది. కనుక మానవతా శాఖను చైర్మన్, కుటుంబ సభ్యులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాగిచర్ల వెంకటేశ్వర్లు, పచ్చవ శేఖర్, శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు కూలీలకు క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం




**కొరిసపాడు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

ప్రధానమంత్రి టి.బి.ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మేదరమెట్లలోని మహాలక్ష్మి టుబాకో ట్రేడర్స్ లోని పొగాకు గ్రేడింగ్ కూలీలకు క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అద్దంకి తాలూకా క్షయ వ్యాధి నిర్మూలన కేంద్ర వైద్య సిబ్బంది కూలీల కు క్షయ వ్యాధి లక్షణాల గురించి తెలియజేశారు. రెండు వారాలకు మించి జ్వరం రావడం, దగ్గినప్పుడు కళ్ళెలోరక్తపు చారలు కనిపించడం, ఆకలి మందగించి బరువు తగ్గటం, క్షయ వ్యాధిలక్షణాలు అన్నారు. వారికి ఛాతిఎక్సరే తీసిన ఎడల ఛాతిలో చిన్న చిన్న మరకలు కనిపించిన ఎడల క్షయ వ్యాధిగా నిర్ధారించుతారన్నారు. ఇటువంటి లక్షణాలు కలిగిన వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధిగ్రస్తులుగా గుర్తించిన వారికి ఆరు నెలల పాటు నివారణకై మందులను ఉచితంగా ప్రభుత్వం నుంచి అందిస్తామన్నారు. అంతేకాక వారికి చికిత్స కాలంలో పౌష్టికాహార నిమిత్తం క్షయ పోషణ యోజన పథకం కింద ప్రతి నెల 1000 రూపాయలు నగదు వారి యొక్క బ్యాంకు ఖాతాలలో జమచేస్తారన్నారు. అటువంటి లక్షణాలు ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అద్దంకి తాలూకా క్షయ వ్యాధి నిర్మూలన కేంద్రం సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి రాజశేఖర్, ఫీల్డ్ కోఆర్డినేటర్ కే శ్రీనివాసరావు లతోపాటు మహాలక్ష్మి టుబాకో కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటి సహకారంతో కొప్పరం అభివృద్ధి పనులకు శ్రీకారం



**సంతమాగులూరు, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో మండలం లోని కొప్పరం గ్రామంలో అభివృద్ధిపనులు వేగంగా కొనసాగు తున్నాయని మండల ఐటీడీపీ ఉపాధ్యక్షుడు మొగిలి సుబ్బారావు తెలిపారు. గ్రామ అభివృద్ధి దిశగా కీలక నిర్ణయాలు తీసుకొని మౌలిక వసతుల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.40 లక్షల వ్యయంతో మురుగునీటి కాలువల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. దీని ద్వారా వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా సంతమాగులూరు నుండి బల్లికురవ వెళ్లే రహదారి (ఆర్ అండ్ బి ) నుండి గ్రామం చివరి వరకు సుమారు 560 మీటర్ల మేర సిమెంట్ రోడ్డుకు రెండు వైపులా సైడ్ డ్రైన్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పనులు వేగంగా, నాణ్యతతో సాగుతున్నాయని, సంబంధిత ఇంజినీరింగ్ సిబ్బంది పర్యవేక్షణలో ప్రతి దశను క్రమబద్ధంగా అమలు చేస్తున్నట్లు మొగిలి సుబ్బారావు వివరించారు. గ్రామ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను సమయానికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇది మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతోనే సాధ్యమైందని వారు పేర్కొన్నారు. యువనాయకత్వంలో పనులునాణ్యతతో సాగుతున్నాయని గ్రామ పెద్దలు అభినందించారు. పనులు పూర్తి అయిన తరువాత గ్రామంలో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడి, రాకపోకలు సౌకర్యవంతంగా మారనున్నాయని అధికారులు తెలిపారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి మరిన్ని ప్రాజెక్టులు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని మొగిలి సుబ్బారావు వెల్లడించారు. పనులు చురుగ్గా కొనసాగుతున్న క్రమంలో గ్రామ నాయకులు, మాజీ ఎంపీటీసీలు రావిరేల కాశీ విశ్వనాథం, మస్తాన్ వలి, గుంజి శ్రీనివాసరావు తదితరులు మొగిలి సుబ్బారావును అభినందించారు. ఈ సందర్భంగా మొగిలి సుబ్బారావు మాట్లాడుతూ మండల టిడిపి అధ్యక్షుడు చేకూరి వాసురెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు తెల్లప్రోలు రమేష్‌సంపూర్ణ సహకారంతోనే తమ గ్రామంలో అభివృద్ధి పనులు విజయవంతంగా సాగుతున్నాయని, అభివృద్ధి పనులకు సహకరించిన వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## రోటరీ కార్యాలయంలో 121 వ వ్యవస్థాపక దినోత్సవం



**అద్దంకి , ఫిబ్రవరి 23,ప్రభాతవార్త**

రోటరీ ఆధ్వర్యంలో రోటరీ ఫౌండర్ పాల్ హారీస్ చిత్ర పటానికి పూల వేసి నివాళి అర్పించారు. వక్తలు మాట్లాడుతూ రోటరీ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అందించిన సేవలు స్మరించు కున్నారు. పోలియో నిర్మూలనలో రోటరీ విశేష సేవలు చేసి ఈనాటికి పోలియో లేని సమాజాన్ని సృష్టించినదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణ చంద్రరావు, కార్యదర్శి అళహరి హరి ప్రసాద్, ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు, పిఎల్‌వి నరసింహరావు, ఉబ్బా దేవపాలన, రావూరి రంగయ్య, చిన్ని మురళీ కృష్ణ, చప్పిడి వీరయ్య, అద్దంకి లేవి ప్రసాద్ పువ్వాడ రామకోటేశ్వరావు, షేక్ మహమ్మద్ రఫీ, పొడపాటి కృష్ణా రావు, కొల్లా భువనేశ్వరి , గూడా లక్ష్మీ రెడ్డి పాల్గొన్నారు.

## తిరునాళ్ళ ఆహ్వాన పత్రికను అవిష్కరించిన మంత్రి గొట్టిపాటి



**అద్దంకి , ఫిబ్రవరి 23,ప్రభాతవార్త**

సింగరకొండలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన 71వ వార్షిక తిరుణాల ఆహ్వాన పత్రికను సోమవారం రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ ముప్పవరం క్యాంప్ కార్యాలయంలో అవిష్కరించారు. అనంతరం మంత్రికి తిరునాళ్ళ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ తిరుణాలకు విచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని చైర్మన్, ధర్మకర్తల మండలి, కార్యనిర్వహణ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ గుంజి శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు, కొడిమెల కోటేశ్వరమ్మ వెంకటేశ్వర్లు, చీమలదిన్నె వెంకటమరమణ, మంగమూరి సురేష్, రుద్ర ఆదిలక్ష్మి, అద్దంకి ఆదిలక్ష్మి, బత్తుల సరిత, కస్తూరి వెంకట ప్రసన్న, దాసరి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్‌ను ఢీకొట్టిన లారీ : డ్రైవర్‌కు గాయాలు





**అద్దంకి , ఫిబ్రవరి 23,ప్రభాతవార్త**

నామ్ రోడ్డులో మరమ్మత్తుల కొరకు నీటి ట్యాంకర్‌ను వినియోగించి పనులుచేస్తున్న సందర్బంగా హైదరాబాద్ నుండి ఒంగోలు వైపు వెళుతున్న లారీ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో లారీడ్రైవర్ ఎం.నరసింహాకు గాయాలు అయ్యాయి. 108లో డ్రైవర్‌ను వైద్యసేవల కొరకుఆసుపత్రికి తరలించారు. డ్రైవర్‌ది హైదరాబాద్ సమీపంలోని చౌటుప్పల్ అని సమాచారం.

## ద్వారాక నగర్ వద్ద బైక్ ప్రమాదం

### - ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు



**అద్దంకి , ఫిబ్రవరి 23,ప్రభాతవార్త**

అద్దంకి సింగరకొండరోడ్డులో ద్వారాకనగర్ జంక్షన్ వద్ద నామ్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. అందిన సమాచారం మేరకు శావల్యాపురం మండలం, వైకల్లు గ్రామానికి చెందిన డి.శ్యాంసన్‌తోపాటు మరొక వ్యక్తి బైక్‌పై వస్తుండగా ద్వారాక నగర్ జంక్షన్ వద్ద స్కూల్ పిల్లలు, రోడ్డు దాటే ప్రయత్నంలో వుండగా మోటర్ సైకిల్ బ్రెక్ వేయగా ప్రమాదం శాత్తు వీరు జారీ పడ్డారు. ఈనేపద్యంలో శ్యాంసన్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

### ఆర్‌టిసి రిటైర్డు ఉద్యోగుల ఆధ్వర్యంలో రామదాసుకు ఘన సత్కారం







**అద్దంకి , ఫిబ్రవరి 23,ప్రభాతవార్త**

అద్దంకి పట్టణంలోని చిన్ని శాంతయ్య, పిచ్చమ్మల సేవా సదన్‌లో ప్రతిభావంతుల స్మారక కార్యక్రమం మోటుపల్లి రామదాసు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన, మోటపల్లి రామదాసు( ఘంటసాల రామదాసు)కు ఘన సత్కారం జరిగింది. వైద్యఆరోగ్య శాఖలో సుదీర్ఘ కాలం పనిచేసిన రామదాసు సంగీత, సాంస్కృతిక రంగంపై వున్న మక్కువ నేపద్యంలో స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహాన్ని అద్దంకిలో ప్రతిష్టింపచేయడంలో రామదాసు విశేషకృషిచేశారు. అటు ఉద్యోగ బాధ్యతలలోను, ఇటు సాంస్కృతిక విభాగంలోను ఆయన నిర్వహించిన భూమికపై పలువురు వక్తలు మాట్లాడుతూ ఆయన కృషి, సేవలు, మరువరానివని, వెలకట్టలేనివని, ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ముందుగా సన్మాన పత్రాన్ని చదివి, దుశ్శాలువాతో రామదాసును సత్కరించి, సన్మాన పత్రాన్ని అందజేశారు. అనంతరం ఘంటసాల చిత్రటాన్ని కూడ రామదాసుకు పలువురు బహుకరించారు.

